తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 291 | శుక్రవారం | 21 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ముచ్చట్లు :**

మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఈరోజు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.








# మంచి నీటి.. గండం..?

- హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్, మాదాపూర్, మణికొండ, ఎస్సార్ నగర్ వంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ ..?
- పభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచే ప్రయత్నాలు.?
- అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరో 17 స్టేషన్లను ఏర్పాటు
- వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

## హైదరాబాద్‌లో తాగునీటి ముప్పు తీవ్ర రూపం దాల్చే అవకాశం..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజు రోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు సుమారు 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జలమండలి సాంకేతిక నిపుణులతో నిర్వహించిన సర్వేలో, కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోయినట్లు నివేదికలో తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్పల్లి మొదలైన 15 డివిజన్లలో అత్యధికంగా 4.5 లక్షల వాటర్ ట్యాంకర్లను 22,000 మంది పదేపదే బుక్ చేసుకున్నట్లు రికార్డులు వెల్లడించాయి. హైదరాబాద్ చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా ట్యాంకర్లు ఇంత భారీ సంఖ్యలో బుక్ కావడం గమనించిన అధికారులు, భూగర్భ జలాలపై సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలో ఆశ్చర్యకర వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్ సిటీ పరిసరాల్లోని ఐక్యా చుట్టూ దాదాపు 5కిలోమీటర్ల వ్యాసార్థంలో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి దాదాపు లేనట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదైనప్పటికీ, సిమెంట్ టాపింగ్‌లు, ఇంకుడు గుంతలు లేకపోవడంతో పడిన వర్షం నీరంతా డ్రైనేజీ రూపంలో మూసీ నదిలోకి వెళ్లిపోతోంది. ప్రతిరోజూ 11 వేల ట్యాంకర్లను నగరవాసులు బుక్ చేస్తున్నారు, ఇది గతంతో పోలిస్తే 100% కంటే ఎక్కువ డిమాండ్‌ను సూచిస్తోంది. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్, మాదాపూర్, మణికొండ, ఎస్సార్ నగర్ వంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ అత్యధికంగా ఉంది. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో అపార్ట్‌మెంట్లలోని బోర్లు పనిచేయడం లేదు, ఫలితంగా ఈ ప్రాంతాలు పూర్తిగా జలమండలి ట్యాంకర్లపై ఆధారపడుతున్నాయి. ఔటర్ రింగ్..

■ మిగతా 2లో..



# బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం..
# విచారణకు హాజరైన విష్ణుప్రియ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం వ్యవహారంలో నటి విష్ణుప్రియ పోలీసు విచారణకు హాజరయ్యారు. గురువారం ఉదయం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఆమె.. విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం కల్పిస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, టీవీ నటులపై కేసులు నమోదయ్యాయి. ఇమ్రాన్‌ఖాన్, హర్షసాయి, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, సుప్రీత, అజయ్, సన్నీ యాదవ్, సందీప్‌లపై బీఎన్ఎస్ 318(4) 3, 3ఏ, టీఎస్‌జీఏ, 66డీఐటీఏ-2008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణకు రావాలంటూ విష్ణుప్రియకు పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ బెట్టింగ్ యాప్స్ కారణంగా చాలామంది లక్షలాది రూపాయలు నష్టపోయిన విషయం తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలో ఈ బెట్టింగ్ యాప్స్‌పై పోరాటం జరుగుతున్నది. దీనికి తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ వీసీ సజ్జనార్ సైతం మద్దతు పలికారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసే వారిని అన్‌ఫాలో చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పలువురు బెట్టింగ్ యాప్స్‌ని ప్రచారం చేసిన వారంతా.. ఇప్పుడు తమ వీడియోలను తొలగిస్తున్నారు. తాము తెలియక తప్పులు చేశామని.. మరోసారి అలాంటి తప్పులు చేయమోమని ప్రకటించారు. బెట్టింగ్ యాప్స్‌ని ఎవరూ నమ్మొద్దంటూ సూచిస్తున్నారు.

# కన్యాకుమారికి 26 స్పెషల్ రైళ్లు



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటులో ఉంటుందని చెప్పింది. అదే రోజు రాత్రి 9.50 గంటలకు రైలు బయలుదేరి.. రెండోరోజు ఉదయం 2.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని.. కన్యాకుమారి-చర్లపల్లి (07229) రైలు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని తెలిపింది. ఆయా రోజుల్లో రైలు ఉదయం 5.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11.40గంటలకు గమ్యస్థానం చేరుతుందని చెప్పుకొచ్చింది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చర్లపల్లి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కాట్పాడి, తిరువన్నామలై, విల్లుపురం, తిరుప్పాడిరిపులియూర్, చిదంబరం, మైలాదుత్తురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండిగుల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుదునగర్, సాతూర్, కోవిల్‌పట్టి, తిరునల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ స్టేషన్లలో ఆగుతుందని వివరించింది. రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయని వివరించింది.

# గులాబీ సైన్యం కదం తొక్కాలి



**సూర్యాపేట, తెలంగాణముచ్చట్లు :**

ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్క నీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు. అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న..

■ మిగతా 4లో..




# ఏప్రిల్ 12న వేలాది మందితో
# ఇందిరాపార్కు వద్ద ధర్నా

**ఖైరతాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

సినిమాల్లో ఎందరో గొప్ప గొప్ప నటులను చూశామని, కాని సీఎం రేవంత్ రెడ్డి అంతపెద్ద యాక్టర్ ఎక్కడా ఉండరని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ఎద్దేవా చేశారు. 'బీసీ బిల్లు, స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో తక్షణమే అమలు కోసం ఉద్యమ కార్యాచరణ' అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు వల్ల ఆ వర్గాలకు ఫలాలు దక్కుతాయా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తాన అంటే.. ఆయన చుట్టూ ఉన్న బీసీ నాయకులు తందాన అంటున్నారని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆయన రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయించి బీసీల సంఖ్య 63.13 శాతం ఉన్నట్లు నిర్ధారించారన్నారు. ఆ వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి వాటిని భర్తీ కూడా..

■ మిగతా 4లో..

# పీఎం -గతిశక్తి కింద తెలంగాణలో నిర్మించిన ఎక్స్‌ప్రెస్ వేల వివరాలేంటి..?

- ప్రాజెక్టుల వేగవంతానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ -సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రధానమంత్రి - గతిశక్తి పథకం కింద దేశంలో, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ ప్రెస్ వే జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి వివరాలు తెలపాల్సిందిగా, అలాగే ప్రాజెక్టుల వేగిరానికి చేపడుతున్న చర్యల గురించి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖల మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.జాతీయ ఎక్స్‌ప్రెస్ వేలతో సహా జాతీయ రహదారు (ఎన్ హెచ్)ల అభివృద్ధి, నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తోందన్నారు. యాక్సెస్ -నియంత్రిత హై స్పీడ్ కారిడార్లు (హెచ్ఎస్‌సీ) సహా అన్ని జాతీయ రహదా రుల అభివృద్ధి ప్రాజెక్టులు పీఎం
- గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపీ) సూత్రాలకు అనుగుణంగా ప్రణాళిక చేయబడ్డాయన్నారు.
- సుమారు 2,474 కి.మీ పొడవులో జాతీయ హెచ్ఎస్‌సిలు / ఎక్స్‌ప్రెస్ వేలు అమలు చేయబడ్డాయని తెలిపారు.
- తెలంగాణ రాష్ట్రంలో 779 కి.మీ పొడవులో నాలుగు నేషనల్ హెచ్ఎస్‌సీ ఎక్స్‌ప్రెస్ వేలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ - విశాఖపట్నం, షోలాపూర్ - కర్నూల్ - చెన్నై, ఇండోర్- హైదరాబాద్ ,నాగ్‌పూర్- విజయవాడ కారిడార్లకు సంబంధించి 415 కి.మీ పొడవు నిర్మించబడినట్లు వివరించారు.
- తెలంగాణ రాష్ట్రంతో సహా దేశంలోని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో ప్రాజెక్ట్ నివేదిక, ప్రణాళిక పొందుపరుస్తున్నామని, ల్యాండ్ అక్విజిషన్, పర్యావరణ అనుమతులను పాటిస్తూ, అవసరమైన చోట రైల్వే సరళీకృత విధానం అమలు చేస్తూ..కాంట్రాక్టర్ సకాలంలో పూర్తిచేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.
- ఆత్మనిర్భర్ భారత్ ద్వారా నిబంధనలు సడలిస్తూ.. ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.

# ఏతెకాఫ్..



- అల్లాహ్ మెప్పును పొందడం కోసం తనకు తాను సమర్పించుకోడం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు :**
దైవభక్తి, పరలోక భీతిని పెంపొందించే నెల రమజాన్. ఈ నెల చివరి పదిరోజుల్లో దైవప్రసన్నత కోసం అల్లాహ్ సన్నిధిలో తనకు తాను సమర్పించుకునే ఏతెకాఫ్ శుక్రవారం నుండి ప్రారంభం. ఏతెకాఫ్ అంటే ఆగి ఉండటం, లేదా కూర్చొవటం అనే అర్థాలు వస్తాయి. కాని ధార్మిక పరిభాషలో ఏతెకాఫ్ అంటే తీరిక లేని ప్రాపంచిక దైనందిన జీవితానికి కొన్ని రోజులు స్వస్తి పలికి దైవ సన్నిధిలో తలమునకలవడం. దైవాజ్ఞ మేరకు సంవత్సరం పొడవునా భౌతిక అవసరాలను తీర్చుకోవడానికి పరుగులు తీసిన వ్యక్తి అల్లాహ్ మెప్పును, సాన్నిహిత్యాన్ని పొందడం కోసం తనకు తాను సమర్పించుకోడం అనే అర్థాలు వస్తాయి. రమజాన్ ఆరంభంలో ఉన్న భక్తి చివరి రోజుల్లో ఏతెకాఫ్ ద్వారా తారస్థాయికి చేరుతుంది. ఏతెకాఫ్‌లో ఉండే వ్యక్తిని మూతకిఫ్ అంటారు. ఏతెకాఫ్ ఉన్న దాసుడు దైవ సన్నిధిలో కూర్చుని తన ఆరాధనల ద్వారా అల్లాహ్ ను వేడుకుంటూ, 'ఓ అల్లాహ్! నువ్వు అనంత కరుణామయుడవు, అపార కృపాశీలుడవు,నీ ధర్మపాలనలో అన్యాయం జరగదు. నన్ను క్షమించు, నా పాపాలను మన్నించు' అని వేడుకుంటాడు.

ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆయన(స) ఏతెకాఫ్‌లో ఉండేవారు. ఒకసారి మహాప్రవక్త(స) గారు ప్రయాణంలో ఉన్నప్పుడు ఏతెకాఫ్ ఉండలేకపోయారు. కాని మరుపటి సంవత్సరం 20 రోజులపాటు ఏతెకాఫ్ లో ఉన్నారు.

రమజాన్ మాసపు శుభాలు ఏతెకాఫ్ ఘడియలలో తారస్థాయికి చెడుతాయి. ఈ సందర్భంలో దాసుడు దైవానికి అత్యంత ప్రీతిపరుడై ఉంటాడు. అతని ప్రతి చర్యకు, ప్రతి క్రియకు ప్రతిఫలం లభిస్తుంది. ఇదొక ఉన్నతమైన ఆరాధన, దీని ప్రతిఫలం గురించి ప్రవక్త గారి ప్రవచనం ఇలా ఉంది: మూతకిఫ్‌కి ఏతెకాఫ్ ప్రతిఫలం ఎలాగూ లభిస్తుంది. అంతేకాకుండా బయట ఉన్నవారికి పుణ్యకార్యాలు చేసుకోవడానికి ఏ అవకాశాలుంటాయో వాటన్నింటికి కూడా కూడా ఒక మూతకిప్ కి ప్రతిఫలం లభిస్తుంది. ఏతెకాఫ్ స్వీయ శిక్షణకు మూలం, ఈ సమయంలో దాసుడు. - ఏకాగ్రత, అణుకువ, సమర్పణ గుణాన్ని కలిగి ఉంటారు.ని ఇలాంటి క్రమశిక్షణను మానసిక నిపుణులందరూ కలిసి కూడా తీసుకురాలేదు.

స్కూలు, కాలేజీలో చదువుకునే విద్యార్థులు వారు రోజువారి - ఆకాడమిక్ పుస్తకాలు చదవడం, వ్రాయడంలో నిమగ్నమై ధార్మిక, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తగిన సమయం కేటాయించ లేకపోతున్నామనుకునే వారికి ఏతెకాఫ్ ద్వారా ఒక చక్కటి అవకాశం లభిస్తుంది..

**ఏతెకాఫ్ మనం ఏం లక్ష్యాలు నిర్దేశించుకోవాలి?**
1) ఖుర్‌ఆన్‌ను తర్జుమాతో ఎంత భాగం చదవాలో నిర్ధారించుకోవాలి. నమాజులో చదవడానికి వీలైనన్ని సూరాలు కంఠస్తం చేసుకోవాలి.
2) ఒక హదీసు గ్రంథం తర్జుమాతోపాటు చదవాలి.
3) వర్ద్ నమాజ్‌తోపాటు పూర్తిగా సున్నత్లు. సఫిల్ నమాజ్లు కూడా చేయాలి.
4) మనం ఈ పది రోజులలో రోజువారీ దినచర్యలో భాగంగా దుఆలు నేర్చుకునే పుస్తకం కూడా తీసుకుని వెళ్ళాలి.
5) ఏతెకాఫ్ అంటే ఆరాధన, శిక్షణ కాబట్టి ఇతర ప్రాపంచిక, అనవసర అంశాల నుండి దూరంగా ఉండాలి. పశ్చాత్తాప గుణాన్ని, కఠోర దీక్షను కలిగి ఉండాలి.
6) ఏతాకావ్‌లో ఉన్న సమయంలో ఇతరులతో
7) మాట్లాడటాన్ని, సమయం వృథా చేయడాన్ని ధార్మిక పండితులు అసహ్యంగా భావించారు. నివారించారు.
8) నిద్రను కూడా తగ్గించుకోవాలి.
9) ఎక్కువ సమయం దైవారాధనలో గడపాలి ఖుర్‌ఆను పఠించాలి. హదీసులు, దుఆలు నేర్చుకోవాలి.
10) సఫిల్ నమాజ్లకు అధిక ప్రాధాన్యమివ్వాలి.

మహిళల ఏతెకాఫ్
మహిళలు కూడా ఏతెకాఫ్ ఉండొచ్చు కాని వారు మూడు విషయాలను పాటించాలి.
1) తన భర్త అనుమతి పొందాలి.
2) ఇంట్లోనే తమ నమాజ్ చేసుకునే ప్రదేశాన్ని ఎంచుకోవాలి.
3) ఏ కారణం లేకుండా బయట తిరగరాదు. ఒకవేళ ముఖ్యమైన పనికి బయటికి వెళ్ళినా ఎక్కువ సమయం బయట గడపరాదు.

- అబ్దుల్ మలిక్ ,ఖమ్మం

# గత పది సంవత్సరాలలో వ్యవస్థ మొత్తం ధ్వంసం చేశారు

- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.రేవల్లి మండలంలోని బండరాయి పాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం మరియు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొంకలపల్లి ఆర్అండ్ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్అండ్ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు ఒక కోటి 80 లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు.ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికా రంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు.వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేత ప్రారంభిస్తామని తెలిపారు.గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాల కులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నా మని మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యే దే అని అన్నారు.ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరపర, 500 రూపాయ లకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15, 20రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు.ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించా లని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెల్టూర్‌లో గోమాత కళ్యాణ మహోత్సవ పత్రికా విడుదల

-ఏప్రిల్ 4న శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రంలో గోమాత కల్యాణ మహోత్సవం
-వెల్టూరు గ్రామ పెద్దలు

**పెద్దమందడి, తెలంగాణముచ్చట్లు :**
పెద్దమందడి మండలం వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలతో కలిసి గురువారం గోమాత మహోత్సవ కళ్యాణ పత్రికను విడుదల చేశారు. ఏప్రిల్ 4న శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం లో శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామి నిర్వహిస్తున్న 5వ గోమాత కళ్యాణ మహోత్సవానికి హిందూ బంధువులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలోని అంబాత్రెయ క్షేత్రంలో నిర్వహించే గోమాత కళ్యాణానికి ..గోమాతను మీ ఇంటి ఆడపడుచు గా భావించి.. మీ ఇంటి ఆడపడుచు కళ్యాణం జరుగుతుందనే భావంతో రావాలన్నారు. భక్తులందరూ భారీగా తరలివచ్చి గోమాత కళ్యాణం చూసి తరించి ఆశీర్వాదం పొందగలరని వారు అన్నారు. ఏప్రిల్ 4న శుక్రవారం 10 : 45 నిమిషాలకు అంబాత్రేయ క్షేత్రంలో గోమాతకు మాంగళ్య ధారణ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, బాల్ రెడ్డి, అర్చకులు శ్రీనివాస్ శర్మ, బాబు రెడ్డి, (బంగ్లా బాబు), మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య, ఉప్పరి శేఖర్, గుండెల ఆంజనేయులు, ఏర్పుల రాములు, బండి ప్రవీణ్ , మిల్లర్ రాజు, తిరుపతయ్య, లింగమూర్తి, తిమ్మారెడ్డి, దయ్యాల రమేష్, యాదయ్య, షేరి యాదయ్య, కృష్ణయ్య, దేవదానం, నరసింహారెడ్డి, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పలపాటి సుబ్బారావు మృతి పట్ల నామ విచారం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పలపాటి సుబ్బారావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించిన నామ ఆయన పార్టీ కోసం చేసిన కృషిని, తమ మధ్య ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. సుబ్బారావు నిబద్ధత నాయకుడని రాజకీయ ప్రస్థానం ప్రారంభం చేసిన తొలి నాళ్ల నుంచి తనతో పాటు పయనించారని, ఆయన సేవలు మరిచిపోలేనివని నామ తెలిపారు. సుబ్బారావు మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటుగా నామ పేర్కొన్నారు. సుబ్బారావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన నామ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామం వెళ్లి సుబ్బారావు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

# రోడ్డును కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



-ఎమ్మార్వోకు వినతి అందజేసిన గ్రామస్తులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డును కబ్జా చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తాసిల్దార్ సరస్వతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవాలయానికి వెళ్లే రోడ్డును గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమాతులు లేకుండా రోడ్డును కబ్జా చేస్తూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం పునాది తీయడం జరిగిందని తెలిపారు. 33 ఫీట్ల ఉన్న రోడ్డును కబ్జా చేసేందుకు ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా రోడ్డును కబ్జా చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి నరేష్, ఇటిక్యాల ప్రవీణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ చలమాల గంగాధర్

**- ఘనంగా జరుపుకున్న14 వ వర్ధంతి**

**సత్తుపల్లి, ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**

పెనుబల్లి మండల పరిధిలో కేవలం నలుగురు సభ్యులుతో ఉన్న సీపీఎం ఎర్రజెండాను మండలంలో నలుమూల విస్తరింపజేసిన మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి చలమాల గంగాధర్ రావు అని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. స్థూపం వద్ద మండల నేత తాండ్ర రాజేశ్వరరావు నేతృత్వంలో చలమాల 14 వ వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాచర్ల భారతి మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, కడవరకు ఎర్రజెండాతో చెలిమి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రజలను మతాల పేరుతో కేంద్ర బీజేపీ మోడీ సర్కారు విడదీస్తూ కొట్టుకున్నేలా చేస్తూ లౌకిక దేశంగా వున్న ఇండియాను హిందూత్వ దేశంగా మార్చే కుట్ర చేస్తుందన్నారు. స్థూపం వద్ద సీపీఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి లు పూలమాల వేసి నివాళులర్పించారు. మాదినేని మాట్లాడుతూ, నేడు దేశంలో సంపద సృష్టిస్తున్న శ్రామికులు, కర్షకుల కష్టాన్ని కర్కశంగా జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్న కేంద్ర మోడీ సర్కారు పై పోరాటమే గంగాధర్ కు ఇచ్చే ఘన నివాళి. డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇస్తామని నమ్మబలికించి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా అమలు చేయడం లేదని, ఇతర ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది అని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని అట్టి ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తల్లాడ, కల్లూరు మండలాల సీపీఎం కార్యదర్శులు అయినాల రామలింగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, సీపీఎం డివిజన్ కమిటి సభ్యులు మిట్టపల్లి నాగమణి, నల్లమల అరుణ్ ప్రతాప్, కండే సత్యం, చల మాల నరసింహారావు, తడికమళ్ళ చిరంజీవి, కలకోట అప్పారావు, కాంగ్రెస్ నేత అన్నపురెడ్డి శ్రీనివాసరావు, మేకల బాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా నేత బెజవాడ సాయి, ప్రజా పంథా నేత కాటినేని శ్రీను, యాదవ సంఘం నేత కర్రి వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నేత గోపిశెట్టి వెంకటేశ్వరరావు, టాక్సీ డ్రైవర్ యూనియన్ నేత రవి, టైలర్ ల నేత బాషా, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



# మంచినీటి గండం...?

మొదటిపేజీ తరువాయి

రోడ్డు వరకు నీటి సరఫరా కోసం జలమండలి ప్రస్తుతం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను నిర్వహిస్తోంది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరో 17 స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. 2024లో హైదరాబాద్ నగరానికి 586 ట్యాంకర్లతో సరఫరా జరిగితే, ప్రస్తుతం 678 ట్యాంకర్లను ఉపయోగిస్తోంది. ఈ అదనపు డిమాండ్‌ను తీర్చేందుకు జలమండలి సిబ్బందిని కూడా నియమించింది. ఈ సంక్షోభానికి పరిష్కారంగా, ప్రభుత్వం మిషన్ భగీరథపథకం ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వేసవిలో డిమాండ్ పెరిగే కొద్దీ ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా, చెరువులు, కాలువల ఆక్రమణలు తొలగించడం, వర్షపు నీటి సంరక్షణను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ, నీటి వినియోగంలో ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, చిన్నపాటి నీటి నిల్వలను ఏర్పాటు చేసుకోవడం వంటివి ప్రజలు చేయాల్సి ఉంది. లేకపోతే, రాబోయే నెలల్లో హైదరాబాద్‌లో తాగునీటి ముప్పు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

# ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం పర్యటనలో మంత్రి పొంగులేటి.

**-రామ చంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన.**

**-కల్లూరులోనూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**సత్తుపల్లి, ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**

ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామ చంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ వ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకు గాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. రూ. 20,676కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఏడాదిలోనే 56వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. రూ. 500కే గ్యాస్ అందించిన ఘనత తమదేనన్నారు. తాజాగా మూడు రోజుల క్రితం రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 4000మందికి పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రతినెల రూ. 6500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు. ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళ్లు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు. తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ఇచ్చామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు. ఇన్ని చేస్తున్నా ప్రతి పక్షాలు ఓర్వలేక తమ పై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రామచంద్రపురంలో కొంత మంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగు










చేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.






### మనకు ఉపయోగం పడని వస్తువులు

# ఇతరుల అవసరాలకు అందించాలి

**-సహాయం చేయాలనుకున్న వారికి మంచి ప్లాట్ ఫాం వాల్ ఆఫ్ కైండ్ నెస్**

**-మీకు అవసరమైనది తీసుకోండి, అవసరం లేనిది వదిలేయండిలి**

**-వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ ర్యాక్‌లకు సేవా చేసే అవకాశంగా వాడుకుందాం**

**-వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

**-వాల్ ఆఫ్ కైండ్ నెస్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మన ఇంట్లో మనకు అవసరం లేని వస్తువులు ఇతరులకు ఉపయోగ పడవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైన్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఎఫ్ ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాల్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమం క్రింద జిల్లా ప్రధాన ఆసుపత్రికి ఎదురుగా ఉన్న గోడ వద్ద ప్రజలు తమ ఇంట్లో అవసరం లేని వస్తువులు, పాత సామాన్లు, బట్టలు వదిలితే అవి అవసరం ఉన్నవారు తీసుకొని వెళ్తారని తెలిపారు. శుభ్రంగా ఉపయోగించ దగిన, పాడైపోని దుస్తులు, బూట్లు, పుస్తకాలు, పాత్రలు, ఏదైనా ఇతర వస్తువులను వదిలి వేయాలని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఆహార పదార్థాలు వదిలివేయొద్దని కలెక్టర్ తెలిపారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ దగ్గర వస్తువులను వాటికి ఏర్పాటు చేసిన సెల్ఫ్‌లలో ఉంచాలని, తద్వారా అవసరమైన వారు వాటిని సులభంగా కనుగొనవచ్చు అని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వస్తువులను నేలపై విసిరేయడం, వదిలేయడం వంటివి చేయవద్దని అన్నారు. దయచేసి మీకు అవసరమైనది తీసుకోండి అని, అవసరం లేనిది వదిలేయండి అనే నినాదంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ పని చేస్తుందని అన్నారు. దయ యొక్క గోడ వద్ద ఉన్న వస్తువులను ఎవరైనా వారి అవసరం మేరకు తీసుకొని వెళ్ళవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేసేదే.. ఫెడరేషన్..

**-టిడబ్ల్యూజెఫ్ సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత బెల్లంకొండ. ప్రసేన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్..**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

చిన్న సంఘం అని చిన్నచూపు చూసిన వారికి గుణపాఠం చెప్పే విధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్మాణాత్మకంగా బలోపేతమైందని ఇంతటితో ఆగకుండా యూనియన్ విస్తరణలో భాగంగా అనేక సంక్షేమ కార్యక్రమాలతో మండల జర్నలిస్టుల వద్ద నుంచి మొదలుకొని జిల్లా జర్నలిస్టుల వరకు వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగేదే ఫెడరేషన్ అని వక్తలు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, విశిష్ట అతిథి సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత బెల్లంకొండ ప్రసేన్ , ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్‌లు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంచి కంటి భవన్లో జరిగిన సమావేశంలో సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.. జర్నలిస్టుల సంక్షేమం కోసం కొన్ని యూనియన్లు సవతి తల్లి ప్రేమను చూపాయని, వారి స్వలాభం కోసం స్వప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తూ జర్నలిస్టుల సంక్షేమాన్ని పక్కన పెట్టారని వారు విమర్శించారు. భవిష్యత్తులో రెండు యూనియన్లు మాత్రమే ఉండబోతా ఉన్నాయని ప్రథమ స్థానంలో ఫెడరేషన్ వుంటుందని చేప్పారు. గతంలో ఫెడరేషన్ యూనియన్ అంటే చిన్నచూపు చూస్తూ వివక్షకు గురి చేసిన నాయకుల నోళ్లే మూతపడ్డాయని వారు ఎద్దేవా చేశారు.. అనేక యూనియన్లు గత కొన్ని దశాబ్దాలుగా సమాజంలో ఉన్నప్పటికీ నేటి వరకు జర్నలిస్టులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ అనంతరం ఫెడరేషన్ తీసుకున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలు ఇన్నోవేటివ్‌గా జర్నలిస్టులకు ఫోటో గొప్ప వరంగా మారాయని వారు ఉద్ఘాటిం చారు.. జర్నలిస్టులకు రేషన్ కార్డులు



అంశంలో ఇప్పటి వరకు ఏ యూనియన్ కూడా ఆలోచన కానీ, దృష్టి గాని పెట్టలేదని ఫెడరేషన్ ప్రత్యేక దృష్టితో సంక్షేమ లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాల ఏర్పాటులో భాగంగా తొలుత జర్నలిస్టుల కోసం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేసిన ఘనత ఫెడరేషన్ దక్కిందని వారన్నారు.. గ్రామీణ ప్రాంత విలేకరులను ఆ ఇరు యూనియన్లు నేటి వరకు విస్మరించాయని ఫెడరేషన్ ప్రత్యేక దృష్టితో మండల స్థాయిలో పనిచేస్తున్న విలేకరులకు డబల్ బెడ్ రూమ్‌లో ప్రాధాన్య కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా స్పందించిన కలెక్టర్ మండల విలేకరులకు డబుల్ బెడ్రూంలో అవకాశం కల్పిస్తానని సానుకూలంగా స్పం దించడం ఫెడరేషన్ గణతేనని వారు అభివర్ణించారు.. ఆ ఇరు యూనియన్లు వ్యక్తుల ప్రామాణికంగానే కొన సాగుతున్నాయని, అన్నారు.. కానీ సిద్ధాంత ప్రామా ణికంగా పనిచేస్తుందన్నారు.. తనకంటే ఎక్కువ జ్ఞానం ఉన్న వాళ్ళని నాయకులుగా ఎదుగ నివ్వకుండా ఇరు యూనియన్ల నేతలు పోటీలు పడుతున్నారని వారు విమర్శించారు. పత్రికల్లో, చానల్లో పనిచేసేవారు మాత్రమే నాయకులుగా ఉంటే అలంకరణ అని అభిప్రాయపడ్డారు. టీడబ్ల్యూజెఎఫ్ చొరవతో రేషన్ కార్డుల స్పెషల్ డ్రైవ్ డ్రైవ్ తో పాటుగా మండల కేంద్ర విలేకరులకు ప్రభుత్వ స్థలాలు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించడం హర్షణీయమన్నారు.. జర్నలిస్టుల కోసం నిక్కచ్చిగా పనిచేస్తున్న సంఘంగా టీడబ్ల్యూజేఎఫ్‌కు పేరుందన్నారు.. నిబద్ధతో కూడిన పోరాటాలతో ముందుకెళతామన్నారు. గత అనుభవాల దృష్ట్యా మోసపూరిత నాయకులను నమ్మవద్దని వారు హితవు పలికారు..ఇరు యూనియన్లను చూసిన జర్నలిస్టులు ఆయూనియన్లతో ఏమి వరగదని అభిప్రాయం వ్యక్తం చేశారు..కొంతమంది చర్చలు జరిపితే భారీగా ఫెడరేషన్ లో చేరే అవకాశాలు ఉన్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

.ప్రతి జర్నలిస్టు తమ పత్రిక పేరు, తమ నామకరణాలతో పరిచయ వేదికగా చేసుకుని తేనీటి విందు అనంతరం ఆత్మీయతను పంచుకోవడం సంతోషంగా ఉందని వారన్నారు.. టౌన్ రిపోర్టర్ వద్ద నుంచి మొదలుకొని జిల్లా బ్యూరోల వరకు ఆత్మీయ పలకరింపులకు తమ ఫెడరేషన్ వేదికగా నిలిచిందని ఈ ఆత్మీయత, క్రమశిక్షణ ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని వారు అన్నారు.. త్వరలో ప్రెస్‌క్లబ్‌కు ప్రత్యక్ష ఎన్నికల కోసం సన్నాహాలు చేస్తున్నామని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రెస్ క్లబ్ ను కైవసం చేసుకునే లక్ష్యం దిశగా తమ పోరాటం ఉంటుందని వారన్నారు..తొలుత సీనియర్ మహిళా జర్నలిస్టు మధుశ్రీకు పుష్ప గుచ్ఛస్త్ర అందజేసి ఘనంగా సత్కరించారు..

# జర్మనీ నుండి వచ్చిన ప్రతినిధుల బృందంతో.. మంత్రి తుమ్మల

- వ్యవసాయ అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై చర్చ.

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , ఏపిసి ప్రభుత్వ కార్యదర్శి, వ్యవసాయ డైరెక్టర్, మార్కెటింగ్ డైరెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులు రేబెక్కా రిడ్డర్, డివిజన్ హెడ్- ఆసియా, బిఎంఇఎల్ ఆధ్వర్యంలో జర్మనీ నుండి వచ్చిన ప్రతినిధుల బృందంతో సచివాలయంలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతల అన్వయం, మార్కెటింగ్, డిజిటల్ వ్యవసాయ అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.సిరిసిల్ల జిల్లా వేములవాడలో పైలట్ ప్రాతిపదికన హెచ్.హెచ్.ఐ, జర్మనీ సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న పరిశోధన గురించి మంత్రి కి బృంద సభ్యులు వివరించడం జరిగింది. ఈ పరిశోధనలో భాగంగా 3 ఎఫ్.పి.ఓ ల నుండి 55 మంది రైతులను ఎంపిక చేసి, ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం, సాంకేతికతను ఉపయోగించి కూలీ ఖర్చు తగ్గించడం, డిజిటల్ వ్యవసాయం, పంట దిగుబడులను పెంచడం, డ్రోన్లను ఉపయోగించి నేల యొక్క సారాన్ని పరీక్షించడం, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి వాతావరణ స్టేషన్‌ను నిర్వహిస్తూ, రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణ సంబంధిత సమాచారాన్ని అందచేయడం జరుగుతుందని మంత్రి కి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ,భారత-జర్మనీ ప్రభుత్వాల సహకార ంతో వ్యవసాయ రంగం అభివృద్ధికి నూతన ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరాన్ని తెలిపారు. ప్రస్తుత ప్రాజెక్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని, తద్వారా తెలంగాణలోని అందరు రైతులు ఈ ప్రయోజనాలను పొందగలుగుతారని తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఏజిహెచ్‌యుబి డిజిటల్ వ్యవసాయంపై దృష్టి సారించి, తెలంగాణ రైతులను ఆధునిక వ్యవసాయం సాంకేతికతలను వినియోగించే విధంగా ప్రోత్సహించాలన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో పండించే పంటలు అంతర్జాతీయ ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా పండించేవిధంగా రైతులను



ప్రోత్సహించాలని, దీనివలన ఎగుమతులు పెరిగి రైతులకు అధిక ధరలు పొందుతారని తెలిపారు. దీనికి జర్మనీ ప్రభుత్వంతో కలిసి వ్యవసాయ అనుబంధ శాఖ, ఏజిహెచ్‌యుబి, వ్యవసాయ విశ్వవిద్యాలయం కలసి ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి అవకాశాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.నూతన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక యంత్రాలు ఉపయోగించడం ద్వారా కూలీల కొరతను అధిగమించడమే కాకుండా, అధిక దిగుబడులు రైతులు పొందే విధంగా సాంకేతికతను అనుసంధానం చేయాలన్నారు.ప్రస్తుతం దేశంలో జర్మన్ సహకారంతో రాజస్థాన్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ ప్రాజెక్ట్‌లు ప్రగతిలో ఉన్నాయని బృంద సభ్యులు వివరించగా, తెలంగాణ ప్రభుత్వం నుండి ఒక అధ్యయన బృందాన్ని ఈ రాష్ట్రాలకు పంపి వాటియొక్క ఫలితాలను అధ్యయనం చేసి తెలంగాణ రైతులను కూడా అక్కడికి పంపించి వారికి శిక్షణ ఇచ్చి, పంట ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి చేసి, ఎగుమతి చేసే విధంగా చూడలన్నారు. పిజెటిఏయు, ఏ.జి.హబ్ వంటి సంస్థలు, డిజిటల్ వ్యవసాయాన్ని తెలంగాణ రైతులకు అందించేందుకు ప్రముఖంగా పనిచేయలన్నారు. ఏసిఆర్ఏటి ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ రైతులకు అధునాతన వ్యవసాయ విధానాల ప్రయోజనాలు అందించేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని మంత్రి తెలిపారు. ఫ్రాన్‌హోఫర్ బృందంతో రాష్ట్ర స్థాయి వ్యవసాయ శాఖ మరియు యూనివర్సిటీలు మరింత సమిష్టిగా పనిచేయాలన్నారు.ఏఐఎల్ఓటీ వంటి సాంకేతికతలను ఉపయోగించి అధిక దిగుబడి, ఆహార ప్రాసెసింగ్, మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలను అభివృద్ధి చేయాలని సూచించారు.ఏసిఆర్ఏటీ ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన అనుభవాలను విస్తృతంగా చేసేందుకు వ్యవసాయ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.బీఎంఇఎల్ ప్రతినిధులు, తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధికి ఫుడ్ ప్రాసెసింగ్, అంత ర్జాతీయ మార్కెట్ లింకేజెస్ వంటి రంగాల్లో మరింత సహకారం అందిస్తామన్నారు.ఈ సమావేశం ఇండో-జర్మన్ వ్యవసాయ సహకారాన్ని బలోపేతం చేసేందుకు, తెలంగాణలో స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి దోహదపడే కీలక ముందడుగు అని తెలుపుతూ, సాంకేతి కతను ఉపయో గించి వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు.ఈ సమావేశం లో జర్మన్ ప్రతిని ధులైన డా. రఘు చలిగంటి, శాస్త్రవేత్త (డిజిట ల్ అగ్రికల్చర్), ఫ్రాన్హోఫర్-హెచ్‌హెచ్‌ఐ,డా సెబాస్టియన్, హెడ్- టెలికమ్యూనికేషన్స్,ఫ్రాన్హోఫర్-హెచ్‌హెచ్‌ఐ,మార్టిన్, ప్రాజెక్ట్ మేనేజర్,బి. ఎంఇఎల్, స్వెన్, డైరెక్టర్, ఐఏకె కన్సల్టింగ్, రాష్ట్రం నుండి డా. బి. గోపీ, వ్యవసాయ డైరెక్టర్, సురేంద్ర మోహన్ ఐఏఎస్, మార్కెటింగ్ డైరెక్టర్, శ్రీ ఎన్. శ్రీధర్, ఏపిసి, కార్యదర్శి, ప్రొ. అల్దాస్ జనయ్య, గౌరవ వైస్ చాన్సలర్, పిజెటీఏయు, డా. డి. రాజిరెడ్డి, గౌరవ వైస్ చాన్సలర్, ఎస్‌కెఎల్‌టి ఎస్‌హెచ్‌యు, డా. బాలరాం, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డా. రాములు, డైరెక్టర్ - ఇంటర్నేష నల్ ప్రోగ్రా మ్స్, పిజెటిఏయు, డా. కల్పనా శాస్త్రి, ఎండి, ఏజి.హబ్, విజయ్ నడిమింటి, సిఇఒ, ఏజి హబ్లు పాల్గొన్నారు.

# గులాబీ సైన్యం కదం తొక్కాలి

మొదటిపేజీ తరువాయి

పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులను నింపే తెలివి లేదు. భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఏప్రిల్ 12న వేలాది మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా

మొదటిపేజీ తరువాయి

చేశారన్నారు. కాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఆ వర్గాలను మోసం చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. ఓ వైపు బిల్లు పాసైందని చెబుతూనే మరో వైపు 9వ షెడ్యూల్ అంటూ, ఇంకో వైపు అంతా కేంద్రంలో చేతుల్లో ఉందని చెప్పుకొస్తున్నారని ఆరోపించారు.. గతంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ నాడు రామచంద్ర కమిషన్ వేసి 44 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించారని గుర్తు చేశారు. కాని రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ప్లేయరైనంత మాత్రాన రిజర్వేషన్ల బంతి కేంద్రం కోర్టులో ఉందంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్, నితీశ్ కుమార్ స్పూర్తిగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఢిల్లీ పోదామంటూ యాక్టింగ్ చేయడం మానుకోవాలన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో తీసుకువచ్చి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల ద్వారా పది శాతం పోయిందని, ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం ఫలాలు అందుతున్నాయని, కాని బీసీలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఈ నెల 27న బీసీ మేధావులు, కుల సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, ఏప్రిల్ 12న వేలాది మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామన్నారు. ప్రభుత్వం మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, బీసీ అడ్వకేట్ జేఏసి అధ్యక్షులు గోవర్ధన్, ఓయూ జేఏసి అధ్యక్షులు డాక్టర్ ఏల్చుల దత్తాత్రేయ, బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు మేల కృష్ణ, బీసీ ఆజాద్ సంఘ్ అధ్యక్షులు మహేశ్ గౌడ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షులు కొంపల్లి రాజు, జక్కుల మధు యాదవ్ పాల్గొన్నారు.

# కలెక్టర్ హాస్టల్ నిద్ర కార్యక్రమం

**యాదాద్రి, తెలంగాణ ముచ్చట్లు :**

10వ తరగతి విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా కష్టపడి చదివిపరిక్షలు వ్రాసి తల్లి తండ్రులకు గురువులకు జిల్లాకు మంచి పేరు తేవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.
హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు బస చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్సి బాలుర హాస్టల్‌లో కలియ తిరిగి విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పరిక్షలు పురస్కరించుకొని హాస్టల్ విద్యార్థులకు పరిక్ష సామాగ్రీ పరిక్ష ప్యాడ్, పెన్నులు, స్కెలు విద్యార్థులకు అందజేశారు. అనంతరం రోజు వారి దినచర్యను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# గజ్వేల్‌లో.. రచ్చ..?

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు**

ఎమ్మెల్యేగా గెలిచా. లక్షల్లో జీతం తీసుకుంటా. ప్రతిపక్ష నేతగా ఉంటా. ఫాంహౌజ్‌లోనే పడుకుంటా. అసెంబ్లీకి రాను. ప్రజల్లోకి రాను. గజ్వేల్ సమస్యలు పట్టించుకోను. అంతా నా ఇష్టం. నన్ను ఎవర్రా అడిగేది. ఇలా దొరతనంతో విర్రవీగే రోజులు పోయాయి. ప్రజలు తిరగబడే గడియలు వచ్చాయి. కేసీఆర్ అయితే ఏంది? గులాబీ దళపతి అయితే మాకేంది? మా ఎమ్మెల్యే.. మమ్మల్ని పట్టించుకోడా? అంటూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తిరగబడుతున్నారు గజ్వేల్ ప్రజలు.అవును, ప్రజలకు విసుగొచ్చింది. గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఏడాది దాటేసింది. గడిచిన ఏడాదిలో ఒక్కటంటే ఒక్కసారి కూడా ఫాంహౌజ్ గడీ దాటి బయటకు వచ్చింది లేదు. స్థానిక ప్రజలను కలిసింది లేదు. వారి గోడు విన్నది లేదు. ఎమ్మెల్యేగా జీతం మాత్రం తీసుకుంటున్నారు. ఆ జీతం సొమ్ము 50 లక్షలకు పైనే ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు కూడా. ఆ ప్రకటన చూశాక.. గజ్వేల్ ప్రజల్లో అసహనం తలెత్తింది. మా పన్నులతో జీతం తీసుకుంటూ.. మా ఎమ్మెల్యేగా పదవి అనుభవిస్తూ.. మమ్మల్ని పట్టించుకోరా అంటూ.. గజ్వేల్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు స్థానికులు మల్లన్నసాగర్ నిర్వాసితులు.కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికి టూలెట్ బోర్డు తగిలించారు. అంటే, ఆఫీసుకు కేసీఆర్ రారు కాబట్టి ఖాళీగా ఉన్నట్టే. అందుకే టూలెట్ బోర్డు పెట్టారు. వాంటెడ్ గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అంటూ మరో బోర్డు కూడా గేటుకు కట్టారు. కేసీఆర్ కనిపించడం లేదు. మిస్సింగ్. అందుకే, వాంటెడ్ కేసీఆర్ అంటూ గజ్వేల్ పబ్లిక్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలతో బీజేపీ శ్రేణులు కూడా కలిసిరావడంతో.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు దగ్గర రచ్చ రచ్చ అయింది. ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఎంట్రీ ఇచ్చి.. బీజేపీ కార్యకర్తలను, ప్రజలను కంట్రోల్ చేశారు.గజ్వేల్ ఇంత జరుగుతుంటే.. ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కూడా స్పందించలేదు. కేసీఆర్ అంటే పార్టీ కేడర్ కు కూడా విసుగు పుట్టేసింది. తమకు అందుబాటులో ఉండని లీడర్ తమకెందుకు అనే నిర్ణయానికి వచ్చేశారు. గులాబీ బాస్ పై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు గజ్వేల్ లో ఎన్నికలు వస్తే కేసీఆర్ కు డిపాజిట్ వచ్చుడు కూడా కష్టమే అంటున్నారు. అంతగా కేసీఆర్ పై వ్యతిరేకత నెలకొంది గజ్వేల్‌లో.గజ్వేల్‌లోనే అని కాదు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందంటున్నారు. ఎన్నికలు అయ్యాక కేసీఆర్ ముఖం చూసిన వారు ఏ కొద్దిమందో. పబ్లిక్ లోకి రావాలంటే భయపడుతున్నారో.. ఓటమితో ముఖం చెల్లడం లేదే ఏమో.. కేసీఆర్ ఉనికే లేదు. అటు అసెంబ్లీలో మాట్లాడరు.. ఇటు ప్రజాక్షేత్రంలోకి రారు. గత పాలనలో జరిగిన లక్షల కోట్ల అవినీతి.. చేసిన అప్పులు.. ఫోన్ ట్యాపింగ్ అరాచకాలు.. కరెంట్, రేస్ కార్ స్కాంలు.. ఇలా ఎన్ని విమర్శలు ముంచెత్తుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎంతగా మాటలతో అటాక్ చేస్తున్నా.. కేసీఆర్ లో మాత్రం ఉలుకూలేదు.. పలుకూలేదు. అనేది నన్ను కాదులే అన్నట్టు ఫాంహౌజ్‌లో పడుంటున్నారు. ఆయన తరఫున కేటీఆర్, హరీశ్ రావులు మైకుల ముందు మాట్లాడుతున్నా.. గత అరాచకాలపై గళం విప్పాల్సింది కేసీఆరేగా. కొడుకు, అల్లుడు కాదుగా.. అనేది అధికారపక్షం వెర్షన్. ఇలా పొలిటికల్ ఫైట్ ఎలా ఉన్నా.. ఇప్పుడు గజ్వేల్ ప్రజల్లోనూ తిరుగుబాటు వస్తుండటం.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు ముట్టడించడం చిన్నవిషయమేమీ కాదు. ఈ అలజడి ముందుముందు ఉప్పెనలా మారి తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్‌పై తిరుగుబాటు రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# కోతులు..బాబోయ్... కోతులు?

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

ఇప్పుడు పంటలు సాగు చేయాలంటే రైతులు భయపడుతున్నారు. వరి మినహా.. ఇతర పంటలు సాగు చేయాలేకపోతున్నారు. ఇప్పుడు వరిపై కూడా దాడి చేస్తున్నాయి. వరి చేలపై దాడి చేస్తున్న వానరాలు, పొట్ట దశలోనే తింటున్నాయి. కోతులు భయానికి.. కూరగాయాలతో పాటు వేరుశనగ, మొక్కజొన్న, కందులు, పెసర్లు, మినుములు లాంటి పంటలు వేయలేకపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులకు కొత్త సమస్య తలెత్తుతోంది. దాదాపు 250కు పైగా గ్రామాల్లో కోతులు బెడద తీవ్రమైంది. ఇటీవల గ్రానైట్ తవ్వకాల కారణంగా కొండల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లోకి చేరిపోయాయి. ఇక తిండి కోసం యుద్ధం చేస్తున్నాయి. ఈ రెండేళ్లలో వీటి సంతానం భారీగా పెరిగిపోయింది. మనుషుల కంటే.. కోతుల సంఖ్యనే ఎక్కువగా కనబడుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గతంలో.. వేరుశనగ, మొక్కజొన్న, కంది, పెసర్లు, బబ్బెర్లు, మినుము, ఇతర ఆరుతడి పంటలను సాగు చేసేవారు. ఇటీవల మొక్కజొన్న మినహా మిగతా పంటలకు మద్దతు ధరను పెంచుతుంది కేంద్ర ప్రభుత్వం. అయితే ఈ పంటలను సాగు చేద్దామంటే, కోతులు ఇబ్బంది పెడుతున్నాయి. ఇలాంటి పంటలు సాగు చేసే అవకాశం ఉన్న ఎర్ర నేల భూములు కూడా.. నారుమల్లుగా మారిపోతున్నాయి. అంతేకాదు, ఇప్పుడు బీడుగా పెడుతున్నారు. భారీ వర్షం కురిస్తే మాత్రం నాటు వేయనున్నారు. ఆరు తడి పంటలు వేయాలంటేనే రైతులు జంకుతున్నారు.పంటపొలాలపై కోతులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఒక్క వేళా విత్తనాలు వేసిన వెంటనే తినేస్తున్నాయి. కష్టంగా కాపాడిన.. పంట చేతికి వచ్చే సమయంలో మళ్లీ దాడులు చేసే తినేస్తున్నాయి. దాదాపు ఇలాంటి పంటలను సాగు చేయడం మానేశారు రైతులు. ఒక కూరగాయల సాగు



కూడా చేయడం లేదు. కూరగాయాలు చేతికొచ్చే సమయానికి.. మొత్తం తినేస్తున్నాయి కోతులు. చివరకు.. మిర్చిని కూడా తింపి కింద పడవేస్తున్నాయని రైతులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. ముఖ్యంగా మానకొండూరు, తిమ్మాపూర్, శంకరపట్నం. చిగురుమామిడి, రామడుగు, గంగాధర, మల్యాల, కొడిమ్యాల తదితర మండలాల్లో అధికంగా ఉన్నాయి కోతులు.కోతుల భయానికి ఇతర పంటలు వేస్తున్నారు రైతులు. ఈ సంవత్సరం కోతుల ప్రభావం ఉన్న గ్రామాల్లో వరి మినహా.. ఇతర పంటలు వేయడం లేదు. పప్పుదినుసులకు మద్దతు ధర ఉన్నా.. సాగు చేసుకోలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే కోతులను పట్టుకుని దట్టమైన ప్రాంతాల్లో వదిలిపెట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు. కోతుల కారణంగా కూరగాయాల సాగుతో పాటు వరి మినహా.. ఇతర పంటలను సాగు చేసుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. కోతులను తరిమేసిన పంటలను కాపాడాలని రైతన్నలు వేడుకుంటున్నారు..

# నేడు ప్రపంచ అటవీ దినోత్సవం

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 21న నిర్వహిస్తారు. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మా నించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించబడింది. ప్రస్తుత మరియు ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియజేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివి ధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం నవంబర్ 28, 2013న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా మార్చి 21వ తేదీన స్థాపించబడింది. ప్రతి సంవత్సరం, వివిధ కార్యక్రమాలు జరుపుకుంటారు. అన్ని రకాల అడవుల ప్రాముఖ్య



తపై అవగాహన పెంచుతారు, ప్రస్తుత, భవిష్యత్తుతరాల ప్రయోజనాల కోసం అడవుల వెలుపల చెట్లు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం రోజున అడవులు చెట్లతో కూడిన చెట్ల పెంపకం ప్రచారాలు వంటి స్థానిక, జాతీయ, అంతర్జాతీ య కార్యకలాపాలను నిర్వ హించడానికి ప్రయత్నాలను చేపట్టాలని దేశాలు ప్రోత్సహించబడ్డాయి. అడవులపై ఐక్య రాజ్యసమితి ఫోరమ్ యొక్క సెక్రటేరియట్, సహకారంతోఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ప్రభుత్వాలు, అడవులపై సహకార భాగస్వామ్యం అంతర్జాతీయ, ప్రాంతీయ ఉప ప్రాంతీయ సంస్థల సహకారంతో ఇటువంటి కార్యక్రమాల అమలును సులభతరం చేస్తుం ది. అంతర్జాతీయ అటవీ దినోత్సవం మొదటిసారిగా మార్చి 21, 2013న నిర్వహించబడింది.ప్రతి సంవత్సరం 13 మిలియన్ హెక్టార్ల (32 మిలియన్ ఎకరాలు) కంటే ఎక్కువ అడవులు పోతున్నాయి, ఈ ప్రాంతం దాదాపు ఇంగ్లండ్ పరిమాణంలో ఉంటుంది .అడవులు వెళ్ళినట్లే, అవి స్వీకరించే వృక్ష మరియు జంతు జాతులు కూడా వెళ్తాయి - మొత్తం భూసంబంధమైన జీవవైవిధ్యంలో 80శాతం మరీ ముఖ్యంగా, వాతావరణ మార్పులో అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. అటవీ నిర్మూలన వల్ల ప్రపంచంలోని 12-18 శాతం కార్బన్ ఉద్గారాలు - ప్రపంచ రవాణా రంగం నుండి వచ్చే మొత్తం సీఓ 2కి దాదాపు సమానం. అంతే కీలకమైన, ఆరోగ్యకరమైన అడవులు ప్రపం చంలోని ప్రాథమిక ' కార్బన్ సింక్‌లలో ' ఒకటి. నేడు, అడవులు ప్రపంచంలోని 30 శాతం కంటే ఎక్కువ భూవి

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU



# నిట్ డైరెక్టర్‌ను కలిసిన సీపీ

**కాజీపేట, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ కాజీపేట ఎన్ఐటి డైరెక్టర్ బైద్యధర్ సుబుధిని గురువారం నిట్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం దేశ, విదేశాల నుండి విద్యను అభ్యసించేందుకు ఇక్కడికి వచ్చే విద్యార్థుల కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయల కల్పన, అలాగే ర్యాగింగ్ నియంత్రణకై కళాశాల పరంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల తో పాటు పోలీస్ పరంగా అందిస్తున్న సహకారంపై కూడా డైరెక్టర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ లవణ్ కుమార్ వున్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 508379, కాగా అందులో ఆడిషన్స్ 5485 డెలిశాన్స్ 866 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 508379 ఉన్నాయని అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం, తొలగించడం కొరకు అభ్యంతరా లకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నట్లుయితే వారిని పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఈ సందర్భంగా వారి సమస్యలను అదనపు కలెక్టర్‌కు తెలియజేయడమైనది. ఓటరు కుటుంబ సభ్యులు ఇంటి కోడలు కావచ్చు, లేదా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వారి కుటుంబ సభ్యుల బూతులలోని వారి ఓటును కలిగి ఉండాలని ప్రస్తుతం అలా జరగకుండా వేర్వేరు బూతులలో వారి పేర్లు నమోదు అవుతున్నాయని ఇట్టి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ బూతులు ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఇవి శ్రీనివాస్ రావు, ఎండి. మెహల్ భారతీయ జనతా పార్టీ రావు అమరేందర్ రెడ్డి, సిపిఐ జి. ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కే శ్యామ్, వైఎస్ఆర్సిపి రజినీకాంత్ బహుజన సమాజ్ పార్టీ ఎం మనీ, భారత రాష్ట్ర సమితి( బిఆర్ఎస్) బి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# దీక్షకు తరలిరండీ...

**జనగామ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ 21న ఉదయం 10 గంటలకు గౌడ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనగామ చౌరస్తాలో ఒకరోజు దీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా గౌడ గీత కార్మికులు తరలిరావాలని గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు... జనగామ జిల్లాకు సర్దార్ సర్వా యి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాట తప్పుతు న్నారని ముంజల అన్నారు... అదేవిధంగా ములుగు జిల్లాకు కూడా సమ్మక్క సారక్క నామకరణం చేయాలని గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు.

# వీధి వ్యాపారులకు ప్రత్యేక స్థలం

**మిర్యాలగూడ, తెలంగాణ ముచ్చట్లు :**
మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న స్థలాన్ని వీధి వ్యాపారులకు కేటాయించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి అయన స్థల పరిశీలన చేసారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులతోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదని అన్నారు. తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం . ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం . విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# అమరుడు జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**-మాజీ ఎంపీ సీతారాం నాయక్**

**జనగామ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో జనగామ కేంద్రంగా ధర్మాపురం మొండ్రాయి దేవరుప్పుల మాదాపురం పాలకుర్తి రామవరం ప్రజల్ని ఏకం చేసి సాయుధ పోరాటం నడిపిన గిరిజన లంబాడి ముద్దు బిడ్డ జాటోత్ తాను నాయక్ 1950, మార్చి 20న దేశ్ముఖ్ గుండాలతో జరిగిన పోరాటంలో విరోచితంగా పోరాడు అమరుడయ్యాడని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ స్పష్టం చేశారు. నేడు టాను నాయక్ 76వ వర్ధంతిని పురస్కరించుకొని హ నుమకొండ ఏకశిలా పార్క్ వద్ద ఉన్న టాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని ప్రభుత్వాలు ఎన్ని మారిన టాను నాయక్ పోరాటాన్ని వారి చరిత్రను విస్మరిస్తున్నారని, ఇతర కులాల వారు తుపాకీ గొట్టానికిని ఎదురొచ్చి ప్రాణాలు కోల్పోయిన వారు మాత్రం ఈనాడు తెలంగాణ స్వతంత్ర పోరాటయోధులుగా కీర్తింపబడుతున్నారని తమ ప్రాణాలను పణంగా పెట్టి సాయుధ పోరాటం నడిపి అనేక గ్రామాలను కాపాడిన గిరిజన ముద్దుబిడ్డకు దక్కాల్సిన గౌరవం మాత్రము దక్కడం లేదు దీనికి ప్రధాన కారణం నాటి సాయుధ పోరాటంలో నాయకులుగా ఉన్న అగ్ర వర్ణాల వారు ఉండటంతో గిరిజన బిడ్డకు చరిత్రలో స్థానం ఇవ్వలేదు, 75 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీలు ప్రతి పక్ష పార్టీలు సైతం గిరిజనుల పట్ల తీవ్ర వివక్షతను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలన్నా రు. అధికార




పార్టీతో సహా ప్రతిపక్షాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసం ఘాలు, తాను నాయక్ పోరాట చరిత్రను స్మరించుకొని వారికి నివాళులర్పించాలని లేకపోతే 50లక్షల లంబాడి గిరిజ నుల దృష్టిలో దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈరమ్మ గోపిసింగ్ నాయక్, పోరిక అర్పిత, గిరిజన ఐక్యవేదిక సమన్వ యకర్త జాటోత్ కిషన్ నాయక్, బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వివన్ నాయక్, జాటోత్ ధర్మానాయక్, లావుడి యా రాజు నాయక్, జవహ ర్ లాల్, వంకు డోత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్

**- బి.సి బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు.**
**- వరంగల్ జిల్లా కోర్టులో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్న న్యాయవాదులు**




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్సేరే లాంటిదని, సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు పిసిసి లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ సూచన మేరకు వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయవాదులు గురువారం కోర్టులోని అంబేద్కర్ హాల్ లో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్, కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్, కందుకూరి రజనీకాంత్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, పులి సత్యనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్‌లు మాట్లాడారు. దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరిపి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, బి.సి ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బి.సి జనగణన చేయకోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బిసిల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సిల కోసం ఎబిసి వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బి.సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఎంపి మధుయాష్కీ, ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని వారు అన్నారు. అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బిసిలు ఆగిపోరాదని రిజర్వే షన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గునిగంటి శ్రీనివాస్, దయాన్ శ్రీనివాస్, కొక్కొండ రమేష్, సిద్దునాయక్, చిర్ర రాజు, రమేష్ నాయక్, సురేష్, ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, శ్రీలత, ప్రియాంక, తులసిగారి రాజబాపు, అమృత రావు, దండు మోహన్, హరీష్, చింత నిఖిల్ పాల్గొన్నారు.

# మహిళకు చట్టాలపై అవగాహన సదస్సు




**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ, వయోవృద్ధుల, వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో. మహిళలు పిల్లలు వయోవృద్ధులు వికలాంగులకు సంబంధించిన చట్టాలు హక్కుల గూర్చి మొగుళ్ళపల్లి పిహెచ్సి, ఐకెపి ఆఫీసులో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంగన్వాడి ద్వారా అందించే సేవలు గూర్చి, బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య బెనిఫిట్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పిల్లలకు అందించే సేవల గురించి లేబర్ కార్డు ప్రయోజనాల గూర్చి, 181 టోల్ ఫ్రీ నెంబర్, సఖి సెంటర్ మహిళలకు అందించే సేవల గురించి మహిళా సాధికారత కేంద్రం నుంచి అందించే సేవలు గూర్చి , వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 వారికి అందించే సేవలు గూర్చి, వికలాంగుల హక్కులు చట్టాల గూర్చి సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ లోని ఎమ్ఎల్‌హెచ్‌పి డాక్టర్ సరళ గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజిత, మాధవి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అనూష, మమతా, సఖి సెంటర్ కేస్ వర్కర్స్ సరిత, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సాయిరాం, హెల్త్ సూపర్వైజర్స్, సునీత, జమున, స్టాఫ్ నర్స్ సరిత, ఐకెపి సిసి ప్రవీణ్ , అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, మహిళా సమైక్య వివోస్ మహిళలు ఆఫీస్ సిబ్బంది హాజరైనారు.

# కూనంనేని, కోదండరాంలకు వినతి అందజేత

**మణుగూరు,తెలంగాణముచ్చట్లు :**
సింగరేణి పరిరక్షణ, మణుగూరు ఏరియా మనుగడ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, కాంటాక్ట్ కార్మికులకు వేతన పెంపు, ఆదివాసి పల్లెలకు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం స్పందించేలా చూడాలనీ, తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభలో చర్చించాలని పరిష్కార మార్గం చూపాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో హైదరాబాదులో సిపిఐ కార్యాలయం ముఖ్దుమ్ భవన్‌లో కొత్తగూడెం శాసనసభ్యులు, శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావు కి, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకి ఆయన స్వగృహంలో వినతి పత్రాలు అందజేసినట్లు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డినా సర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్లదే ఎనభై నాలుగు శాతానికి పైగా పై చేయి అని అదేవిధంగా కోల్ బెల్ట్ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి పాత్ర మరువలేనిదనీ ప్రత్యక్షంగా పరోక్షంగా వేలమందికి ఉపాధి కల్పించడంతో పాటు కళకళలాడిన కోల్ బెల్ట్ ప్రాంతం కొత్త గనులు రాకపోగా ఉన్న గనులకు విస్తరణ అడ్డంకులు ఏర్పడడంతో కోల్ బెల్ట్ ప్రాంతం పూర్వ వైభవం పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి అని,సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థపై ఆధారపడి జీవిస్తున్న అనేక మంది కుటుంబాలకు అభద్రతాభావం భావం నెలకొందన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కూడా కొత్త గనులు ప్రారంభించలేదనీ. ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి వెలికి తీస్తున్న గనులకు విస్తరణ అనుమతులు రాని పరిస్థితనీ మణుగూరు ఓసి విస్తరణ కై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిసా గ్రామ సభలలో రైతులు సానుకూలంగా స్పందించని పరిస్థితి కారణం భూములు కోల్పోతున్న కుటుంబాలలో ఒకరికి సింగరేణి ఉద్యోగం మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలన్నది భూనిర్వాసితుల డిమాండ్ అని ఈ ప్రక్రియ జాప్యం కావడంతో మణుగూరు ఓసి విస్తరణపై పలు అనుమానాలు తలెత్తడంతో మణుగూరు పట్టణ అభివృద్ధి గత వైభవానికి మసకబారు తోందని వ్యాపార లావాదేవీలు పడిపోవడమే కాకుండా భవనాల, ఇండ్ల స్థలాల రేట్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయన్నారు. ఎక్కడ చూసినా మణుగూరులో టూలెట్ బోర్డులు, హౌస్ ఫర్ సేల్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు. మణుగూరు ఓసిలో కూడా సింగరేణి పర్మినెంట్ కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు తలెత్తుతున్నాయనీ. రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా పూర్తిగా స్తంభించిపోయిందనీ దీంతో మణుగూరు ప్రాంత కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగం ఇబ్బందుల్లో ఉందనీ, లారీలు కొనుగోలు చేసిన అప్పులకు కిస్తీలు కూడా కట్టలేని దుస్థితిలో లారీ యజమానులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలి

**కోహెడ, తెలంగాణ ముచ్చట్లు :**
కోహెడ మండలకేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. 50లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్‌లలో ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు. విజ్ఞాన్నాన్ని అందించడంలో వార్త పత్రికలు ముందుంటాయని ప్రతిరోజూ ఒక తెలుగు లేదా ఇంగ్లిష్ వార్త పతికాను ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు చదువాలని, మీరు చెప్పదలుచుకున్నది ఏ భాషలోనైనా కాన్ఫిడెన్స్‌గా చెప్పాలని, మీరు చెప్పే దానిని బట్టి మీ వ్యక్తితత్వాన్ని అంచనా వేస్తారని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువగా స్టేజ్ మీద మాట్లాడించాలని, విద్యార్థులతో స్టేజ్ మీద మాట్లాడిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, విద్యార్థులు కేంద్రంగా విద్యా బోధన జరుగాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేడు ప్రారంభమవుతున్న 10 వ తరగతి పరీక్షల పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మా జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడంతో సహకారం కోరడంతో సేల్స్ ఫోర్సెస్ మరియు నిర్మాన్ ఎన్జీఓల సహకారంతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌కు అండగా ఉంటాం..

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్,కలెక్టర్ అనుదీ ప్ దురిశెట్టి, కంటోన్మెంట్ జాయింట్ సీఈవో పల్లవి, ఇతర అధికారులు పాల్గోన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ లో 9.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నాం. పనులు ప్రారంభించాలి. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్స్,తాగునీటి సమస్య,జీహెచ్ఎంసి లోకి తీసుకోవడం. ఇతర సమస్యలు శాసన సభ వేదికగా ముఖ్యమంత్రి దగ్గర ఇతర మంత్రుల దగ్గర ఎమ్మెల్యే గణేష్ చర్చిస్తారు. నియోజవర్గ సమస్యలు పట్టించుకున్నప్పుడే మన పనికి సార్థకత ఉంటుందని అన్నారు. ఆ పనిలో ఎమ్మెల్యే గణేష్ ముందుంటారు. నియోజకవర్గ సమస్యలు ఎప్పటికీ కప్పుడు పరిష్కారం తీసుకుంటున్నారు. హైదరాబాద్ మున్సిపాల్టీ ,మెట్రో వాటర్ వర్క్స్ నుండి ఎన్ని కవాలన్న వాటర్ ఇవ్వడానికి రెడీగా ఉన్నాం. ఇది కంటోన్మెంట్‌లో ఉండడం వల్ల స్టోరేజ్‌కి తక్కువగా అవకాశం ఉంది. మెట్రో వాటర్ వర్క్స్,కంటోన్మెంట్ అధికారులు కలిసి సమస్య పరిష్కారం చేద్దామని అన్నారు. ఎమ్మెల్యే గణేష్ అడిగిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి తరుపున 5కోట్లు మంజూరు చేస్తున్నం. తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు. 9.40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జూన్ లోపు కంప్లీట్ చేయాలి. నేను చాలా సంవత్సరాలు కంటోన్మెంట్‌లో ఉండేది..మా పిల్లలు ఇక్కడే చదువు కున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఈ నియోజక వర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశాం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అప్లికేషన్‌లు పెట్టుకోండని అన్నారు.

# వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆస్తి పన్ను చెక్కు అందజేత




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
సామాజిక బాధ్యతగా ప్రతిఏటా ఆస్తి పన్ను చెల్లించడంలో భాగంగా ఆస్తి పన్ను చెక్కును గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ బాధ్యులు క్లబ్ ఆవరణలో మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ బిల్ కలెక్టర్ టి విజయ్ కుమార్,వార్డు అధికారిణి నీరటి నవ్యశ్రీకి అందించారు.రెండేళ్ల కాలంలో మూడు సంవత్సరాల పన్నును చెల్లించడం జరిగిందని గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఒక ఏడాది పన్నును అదనంగా చెల్లించాల్సి వచ్చిందని ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్లో సభ్యులు కానీ కొందరు వ్యక్తులు ప్రెస్‌క్లబ్ కార్యవర్గంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని వారికి జర్నలిస్టుల సొమ్ము దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు వత్తాసు పలుకడం సిగ్గుచేటన్నారు. ప్రెస్‌క్లబ్ పాలన పూర్తి పారదర్శకంగా, బ్యాంకింగ్ ద్వారా మాత్రమే జరుగుతున్నదని ప్రెస్ క్లబ్ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా క్లబ్‌కు వచ్చే ఆదాయాన్ని పెంచడమే కాకుండా..వచ్చిన నిధులను దుర్వినియోగం చేయకుండా "కాపలా" కాస్తున్నామని, ఒకరిద్దరూ క్రమశిక్షణ లేని వర్కింగ్ జర్నలిస్టులు కానీ వ్యక్తులు చేసే ఆరోపణలను పట్టించుకోవద్దని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఏ అనుమానం ఉన్న నివృత్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తమను సంప్రదించకుండా అనుమానాలను నివృత్తి చేసుకోకుండా అబద్దాలను ప్రచారం చేసే వ్యక్తుల పట్ల కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేసే వ్యక్తులు పద్ధతి మార్చుకోకపోతే ఐటీ చట్టం ప్రకారం వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని, బాధ్యతలేని వ్యక్తులు చేసే దుష్ప్రచారాలపై అ ప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్‌కు అండగా నిలుస్తామని ఈనెలలోనే క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ అందించనున్నామని చెప్పారు. జర్నలిస్టుల దశాబ్దాల కళ "ఇంటి స్థలాల" విషయంలోనూ త్వరోలోనే తీపి కబురు చెబుతామని ప్రకటించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య,సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,కార్యవర్గ సభ్యులు జనగాని ఆంజనేయులు, ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.



# సిఎం నిర్ణయం చారిత్రాత్మకం

**- ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ**

**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడంలో సీఎం నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకమని ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ ఆధ్వర్యంలో. కార్యకర్తలు, నాయకులు బాణాసంచా పేల్చి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ పాల్గొని మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి తీసుకొచ్చిన బిల్లు, అలాగే ఎస్సీ సోదరులు గత మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణగా చరిత్రలోకి ఎక్కనుందన్నారు. ఈ బిల్లులు శాసనసభలో ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని రఫీ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతంగా తేల్చారన్నారు. ప్రజల సంక్షేమం మేరకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు రక్తాని గోపాలరావు, నీరటి మహేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఓనపాకల ప్రసాద్, బొల్లపల్లి రాములు గౌడ్, పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ పరీక్షలు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**- ఇంటర్ పరీక్షలకు 97.7 శాతం విద్యార్థులు హాజరు**

**పెద్దపల్లి,- తెలంగాణ ముచ్చటు :**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 4532 మంది హాజరు కావాల్సి ఉండగా, 4428 మంది హాజరు కాగా,104 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, గురువారం 97.7 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని అన్నారు.మార్చి 5నుంచి మార్చి 20 వరకు ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ,పోలీస్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ,ఆరోగ్య శాఖ, పోస్టల్ డిపార్ట్మెంట్, ఆర్టిసి, పత్రికా విలేకరులకు ఇంటర్మీడియట్ అధికారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# సిపిని కలిసిన జిల్లా సంక్షేమ అధికారి



**వరంగల్ క్రైం, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్‌గా నియమించబడిన సన్ ప్రీత్ సింగ్ ను గురువారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారులు జయంతి తో పాటు సఖి సెంటర్ కౌన్సిలర్, కోఆర్డినేటర్ హైమావతి,కళ్యాణి వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకం కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

## భద్రకాళి చెరువు పూడిక పనులను
# వేగవంతం చేయాలి

**-రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**-పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ**



**హనుమకొండ, తెలంగాణముచ్చట్లు :**
వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబ ంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూపార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, పాల్గొన్నారు.

# బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం



**-బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్**



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఈ ప్రభుత్వ తీరుకు నిరసనగా...కాకతీయ యూనివర్సిటీలో బడ్జెట్ పత్రాలను తగలబెట్టి నిరసన తెలిపామని బీఆర్ఎస్వీ నాయకులు, కాకతీయ యునివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్,ఇంచార్జ్ జెట్టి రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడ్జెట్‌లో విద్యారంగానికి 7.57% నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు. గత బడ్జెట్ 2024 -25లో విద్యా రంగానికి రూ.21389 వేల కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది బడ్జెట్ 2025-26లో 23,108 వేల కోట్లు కేటాయించిందని అయితే... దేశంలోని రాజస్థాన్,ఢిల్లీ, కేరళ లాంటి రాష్ట్రాలు విద్యపై రాష్ట్రాల బడ్జెట్‌లో 20% శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7శాతం దాటలేకపోవడం దారుణం అని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చేర్చిన రేవంత్ రెడ్డి... నేడు ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని అన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం అని తెలిపారు. కాంగ్రెస్ విద్యార్థినిలకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న గ్యారెంటీ ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్‌కి ప్రతినెల 10000 ఫెలోషిప్ ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు.విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నది విమర్శించారు.గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం 7.3శాతం నిధులే కేటాయించి... వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13శాతం నిధులు విద్యా రంగానికి కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 90శాతం మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, విద్యార్థులు స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఇప్పటివరకు 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, నాయకులు రాసూరి రాజేష్, చిర్ర ప్రకాష్ గౌడ్, అన్వర్, తిరుమల్, అవినాష్, సాకేత్, తదితరులు పాల్గొన్నారు.



## పోలాలు ఎండిపోకుండా అధికారులు
# సమన్వయంతో పని చేయాలి

- నీటి కాల్వల వద్ద అవసరమైన తగు చర్యలు కల్పించాలి
- పతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి
- యాసంగి పంటకు నీటి విడుదలపై సమీక్షించిన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి-తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పోలాలు సరిగా నీటి సరఫరా కోరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగిం చుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షడీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల,పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరిలో కొంత నీరు నష్ట పోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలా లకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వలపై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్వలపై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయా లని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసు కొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలోసంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,మంథని ఈఈ బాల రామయ్య ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలన



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. మండలంలోని ఆదిల్ పేట, పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న నేపథ్యంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను గురువారం పరిశీలించారు. పని స్థలాల్లో వేసేవి రక్షణ చర్యలు చేపట్ట దంతో పాటు కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కుంటను పరిశీలించారు. అనంతరం చెల్లకు వెళ్ళే రోడ్డు మొరం పనులను ప్రారంభించారు. ఆయన వెంట టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, మాజి సర్పంచ్ సంకె లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్ పెంచాల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులను ఆమోదం, రాజీవ్ యువ వికాస్ వంటి కార్యక్రమాలు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజ నరసింహా, పొన్నం ప్రభాకర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నూరు నియో జకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయుం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రభుత్వం కుల గణన చేపట్టినన్నారు. కుల గణన ద్వారా బీసీలకు సమానమైన వాటా దక్కిందని అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శనిగారపు సాగర్, జిల్లా జనరల్ సెక్రటరీ నోముల రాజేందర్ గౌడ్, నాయకులు వడ్డూరి సునీల్ కుమార్, సల్లూరి సుధాకర్, అశోక్‌లు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దినపత్రిక


# 'పొంగులేటి' అనుచరుల దందాను ఆపాలి?

**ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు సోలం వినయ్ దొర**



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** పినపాక భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఇంటర్నల్ సివిల్ మెకానికల్, కాంట్రాక్ట్ పనుల్లో జిల్లా మంత్రి పొంగులేటి అనుచరుడని అంటూ ఓ స్పెషల్ కాంట్రాక్టర్ దందా సాగిస్తున్నాడని పినపాక మండల ఆదివాసీ సేన అధ్యక్షుడు సోలం వినయ్ దొర అన్నారు. గురువారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా పార్టీకి ఐదు కోట్ల ఫండ్ ఇచ్చానని, ఎమ్మెల్యే అయినా బీటీపీఎస్ సిఈ అయినా తన చెప్పు చేతల్లో ఉండాల్సిందేనని అహంకార మాటలు మాట్లాడుతు, గిరిజన కాంట్రాక్టర్ల ఉపాధి పై స్పెషల్ కాంట్రాక్టర్ చేస్తున్న నీచపు కుట్రలు భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రతిష్టను మసకబారుస్తున్నాయని, పేరుకే స్పెషల్ కాంట్రాక్టర్ అయిన, ఆయన తను క్షేత్రంలో కనిపించకుండా తెర వెనుక ఉండి తన అనుచర గణాన్ని ముందు పెట్టి, ఉమ్మడి జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్లతో గిరిజన కాంట్రాక్టర్లను బెదిరించడం పై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలను కలుస్తామన్నారు. ఇదే క్రమంలో గిరిజన కాంట్రాక్టర్లను చిన్న చూపు చూస్తూ అవహేళనగా గిరిజనులు గిరిజనులుల్లా ఉండాలి కానీ మీకెందుకు రా కాంట్రాక్టు పనులు అంటూ బహిరంగంగా మాట్లాడడం గిరిజన సమాజాన్ని కించ పరిచిన సదరు అధికార పార్టీ నేతను తక్షణం పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులను అవమాన పరిచే విధంగా మాట్లాడిన స్పెషల్ కాంట్రాక్టర్‌ను తక్షణమే ఏజన్సీ ప్రాంతం నుంచి తరిమి కొట్టాలని లేని పక్షంలో ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. స్పెషల్ కాంట్రాక్టర్ మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయం పేర్లు చెప్పి చేస్తున్న అరాచక పనులను అరికట్టాలన్నారు. ప్రశాంతంగా ఉన్న ఏజన్సీ ప్రాంతంలోని గిరిజన గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టిన , నీచపు కాంట్రాక్టర్‌ను ఏజన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ పనులు చేయకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజు, పునెం సురేష్, కలివేటి పవన్, సందీప్, పుల్లయ్య, కిరణ్, సమ్మయ్య , వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాది



**రఘునాథపల్లి,తెలంగాణ ముచ్చట్లు:** కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రఘునాథపల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలోని రైతు వేదికలో ఏర్పాటు కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందని తెలిపారు. రఘునాథపల్లి మండలానికి సంబందించిన 32మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 32లక్షల 03వేల 712రూపాయల విలువ గల చెక్కులను అలాగే 40మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 16లక్షల 74వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 48లక్షల 78వేల 212 రూపాయల విలువగల చెక్కులను అందజేశామన్నారు. కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500 ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇంది రమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. ఏడాదిలోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోగ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి




**కేవీపీఎస్ హన్మకొండ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 40,23,161, కోట్లలతో ఎస్సీ ఎస్‌డిఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బడ్జెట్ కేటాయింపును నిరసిస్తు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నాంని అవి ఖర్చు చేయట్లేదన్నారు ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు. సబ్ ప్లాన్ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు దళితుల ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏబిసి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయ హస్తం కింద కేటాయిస్తామన్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో నయాపైస కేటాయించలేదన్నారు. 2024- 25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదన్నారు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు. సబ్ ప్లాన్ నిధులలో జవాబు దారి తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేనిచో దళితులందరినీ సమీకరించి ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు రేనుకుంట్ల చందర్, కోడెపాక సదానందం, దాసరి నరేష్, బొట్టు రాజేష్, బాషిపాక సురేష్, గుగ్గిళ్ళ మత్తయి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్న**



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**

పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని శివునిపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల విషయంలో ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా ఆత్మ స్థైర్యంతొ రాయాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించి డివిజన్‌కు మరియు తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


# ఘనంగా 'ఏకత్వ 2025' వార్షికోత్సవం




**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి , అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్బంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**వరంగల్ నగర మాజీ కార్యదర్శి బండి పర్వతాలు**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం వరంగల్ నగర మాజీ కార్యదర్శి బండి పర్వతాలు పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండలో సమ్మేళనం ఆహ్వాన పత్రాన్ని స్టేషన్ ఘనపూర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి ఇ. రవీందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ.. 1970 నుండి 2025 వరకు క్రియాశీలకంగా పనిచేసిన విద్యార్థి నాయకులు, కార్యకర్తలతో భగత్ సింగ్ వర్ధంతి రోజైన మార్చి 23న హన్మకొండ కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడిచిన 55 సంవత్సరాలలో ఎస్ఎఫ్ఐలో పనిచేసిన విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నట్లు తెలిపారు. 1970 సంవత్సరంలో అధ్యయనం పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యంగా శాస్త్రీయ విద్యా విధానం కోసం సంఘం ఏర్పడిందన్నారు. బ్రిటీష్ నుండి వారసత్వంగా వచ్చిన మెకాలే విద్యా విధానాన్ని తిరస్కరించి మాతృభాషలో విద్యా విధానాన్ని తీసుకరావాలని, లౌకిక విలువలతో కూడిన విద్యా వ్యవస్థ ఉండాలని, దేశంలోని ప్రజలందరికి ఒకే రకమైన కామన్ విద్యా విధానం ఉండాలని, చదువుకున్న వారికి ఉపాధి అవకాశాలు ఉండేలా దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చి దిద్దాలనే మహోత్తరమైన ఆలోచనలతో ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థులలో ప్రజాస్వామ్య భావజాలం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఉద్యమించింది. దేశంలో ప్రతిష్టాత్మకమైన జెఎన్‌యు, హెచ్‌సియు, జాదవ్‌పూర్ యూనివర్సిటి, ఢిల్లీ అంబేద్కర్ యూనివర్సిటి లాంటి అనేక ప్రముఖ యూనివర్సిటిలలో విద్యార్థి సంఘాలతో నేతృత్వం వహిస్తుందన్నారు. అనేక మందిని దేశం గర్వించే రీతిలో దేశ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర ఎస్ఎఫ్ఐకి ఉందన్నారు. దేశంలో గడిచిన కాలంలో అనేక విచ్ఛిన్నకర, వేర్పాటు వాద ఉద్యమాలు తలెత్తిన సందర్భంలో ఎస్ఎఫ్ఐ దేశ ఐక్యత, సమగ్రతకోసం నిలబడిందన్నారు. మాదేహం ముక్కల్కైన దేశాన్ని ముక్కలు కానివ్వం ! అంటూ వందలాది మంది ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర ఎస్ఎఫ్ఐకి ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తు విద్యార్థుల పక్షాన నిలిచిందన్నారు.

# బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3,04,965 కోట్ల మొత్తం బడ్జెట్లో 56 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం ముష్టి వేసినట్లు 3.6 శాతం రూ. 11,405 కోట్లు కేటాయించి బీసీలలో అవమానపరిచారని ఆయన మండిపడ్డారు. బీసీలకు కేటాయించిన ఈ బడ్జెట్ బీసీలకు ఏ విధంగా, ఏ మేరకు, ఏ మూలకు సరిపోతాయా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు చెప్పాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసిన మీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఎందుకింత వివక్షత చూపుతున్నారని ప్రశ్నించారు. బడ్జెట్లో బీసీలకు ఇంత తక్కువ నిధులు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని, ఇది వివక్షత కాదా..? అని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. బడ్జెట్‌ను సవరించైనా సరే రాష్ట్ర జనాభాలో 56% బీసీలకు అదే నిష్పత్తి ప్రకారం బడ్జెట్ పెంచాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

# రోడ్డు పనులు పూర్తి చేయాలి



**నడికూడ, తెలంగాణ ముచ్చట్లు :** కంకర తేలిన రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేసి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ వై వి గణేష్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం డిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ అంబాల పరకాల నుండి కౌకొండ గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల రోడ్డుని గత సంవత్సరం ఫిబ్రవరిలో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారని, రోడ్డు కంకర తేలి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల బారిన పడ్డారని దుమ్ము దూళి ఇండ్లలోకి చేరడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రోడ్డు పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని రోడ్డు పనిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా కన్వీనర్ మైదం రవి, ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, జిల్లా నాయకులు ఎర్ర ప్రసాద్, ఎల్ల స్వామి, పూరెల్ల విష్ణు, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి



**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి ఉరితాడును ముద్దాడిన యువ కిశోరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాళోజి జంక్షన్లో పోస్టర్ ఆవిష్కరించారు.పిడిఎస్‌యు, పివైఎల్, సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు 94వ వర్ధంతి వారోత్సవాలను జరపాలని పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు రాచర్ల బాలరాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్‌లు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత విద్యార్థి నిరుద్యోగులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న దురాహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు .అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్‌ఈపి 20-20 మరియు యుజిసి ముసాయిదాలను రద్దు కోసం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో వైస్ ఛాన్స్ లర్ విద్యార్థి సంఘాలు చేసే ఆందోళన ఇతర కార్యక్రమాలపై నిషేధం ఎత్తివేతకు ప్రజాసామిక పోరాడాలని ఆయన కోరారు. నేడు దేశంలో రోజురోజుకు పెరుగుతున్న బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి సామాజీ పవన్ జిల్లా నాయకులు ఉడతగణేష్, రాజేష్,అనిల్,మధు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్, మటన్‌లలో కల్తీ..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఆదివారం వచ్చిందంటే చాలు చాలా మందికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్, చేపలు వీటిలో ఏదో ఒకటి ఆ రోజు ఇంట్లో ఉడకాల్సిందే. ఆదివారం వచ్చిందంటే మాంసం ప్రియులు ఉదయం నుంచే ఆ దుకాణాలు ముందు బారులుదీరుతుంటారు. కొన్ని చోట్ల అయితే పొడవాటి క్యూలు దర్శనం ఇస్తుంటాయి. ఇటీవల బర్డ్ ఫ్లూ భయం ఎక్కువగా ఉండడంతో చాలా మంది చికెన్‌కు బదులు మేక మాంసం కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు కనీస ప్రమాణాలు పాటించకుండానే మాంసం విక్రయిస్తున్నారు. అసలు ఆ జీవాలు సురక్షితమేనా.. పోనీ కోసిన మటన్ అన్నా ఫ్రెష్ దేనా అన్నది వినియోగదారులు ఓ సారి పరిశీలించాలి.మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్లను కల్తీ చేస్తూ కొంతమంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి వారి షాపులపై జీహెచ్‌ఎంసీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిబంధనలు పాటించని షాపులను అధికారులు సీజ్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ లేకుండా మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల బృందం కొన్ని



చోట్లు భారీ ఎత్తున మాంసాన్ని పట్టుకుని సీజ్ చేశారు.బర్డ్‌ఫ్లూ భయం పెరిగిపోవడంతో ప్రజలు జీవాలు, చేపల మీద ఆసక్తి చూపిస్తున్నారు. అదే అదునుగా కొందరు రూల్స్ అతిక్రమించి విక్రయాలు చేస్తున్నారు. కిలోకు ఏకంగా ధర రూ.100-200 పెంచేశారు. ఎక్కడో కోసి నగరానికి తీసుకొచ్చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు.అసలు అవి బతికి ఉన్నాయా.. లేక చనిపోయిన వాటిని తెచ్చి అమ్ముతు న్నారా అన్న విషయం కూడా గోప్యమే.హై దరాబాద్ మంగళహాట్ చిస్తీ చమాన్‌లో ఓ మేక మాంసం దుకాణంపై సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, జీహెచ్‌ఎంసీ సర్కిల్ 14 ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మహమ్మద్ అఫ్రోజ్ (40)అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద పాయ, తలకాయ, బ్రెయిన్, కిడ్నీ, మేక గొర్రె లివర్ సుమారు 12 టన్నుల బీఫ్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.8లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అఫ్రోజ్ చెడిపోయిన మేక గొర్రెల మాంసాన్ని చిస్తీ చమాన్‌లోని దుకాణంలో ఫ్రిజ్‌లో నిల్వ చేసి తక్కువ ధరకే హోటళ్లు, శుభకార్యాలకు సప్లై చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి నిధులు ఏవీ



**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అన్నారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయలను కేటాయిస్తామనే హామీని విస్మరించి బీసీల సంక్షేమానికి గత బడ్జెట్‌లో 9300 కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో 11405 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు అని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు గత బడ్జెట్ లో 3.2 శాతం నిధులను ఈ బడ్జెట్ లో 3.7 శాతం నిధులను కేటాయించడం వలన బీసీల సంక్షేమం కుంటుపడుతుందని అభిప్రాయపడ్డారు. మూడు లక్షల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 20 వేల కోట్ల రూపాయలను కూడా కేటాయించలేరా అని ప్రశ్నిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 47,456 కోట్ల రూపాయలను కేటాయి ంచిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తుపె ట్టుకోవాలని హితువు పలికారు. ఎంబీసీ కార్పొరే షన్‌కి గత బడ్జెట్‌లో కేటాయించిన విధంగానే ఈ బడ్జెట్‌లో కూడా నిధులను కేటాయించారు వివిధ కుల సమాఖ్యలకి కేటాయించే నిధులను కూడా ఈ బడ్జెట్ లో పెంచలేదు. బీసీల సంక్షేమానికి బడ్జెట్ లో కేటాయి స్తున్న తక్కువ నిధులను కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయకపోవటం వలన బడ్జెట్ నిధుల కేటాయింపులలో ఖర్చులు బీసీలకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రమేష్ సతీష్ బిసి విద్యార్థి నాయకులు వినయ్ చారి, గణేష్ పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం హర్షణీయం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
బీసీ బిల్లును శాసనసభలో శాసనమండలిలో ఆమోదించడం దేశ చరిత్రలో ఒక మైలురాయి అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి కేయూ పాలకమండలి సభ్యులు చిర్రా రాజు గౌడ్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్, రీసర్చ్ స్కాలర్స్ నిమ్మగోటి రాములు,రవి, బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్ గౌడ్, జితేందర్, ముత్యాల శ్రీ సాయి, నితిన్, ప్రశాంత్ ,మురళి, అన్వేష్ ,రమేష్ ,రాజేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు చారిత్రాత్మకం

**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు :**
శాసనసభలో ఎస్సీల వర్గీకరణ బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పుని అనుసరించి ఎస్సీ ఉప కులాలకు సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తూ దశాబ్దాల సుదీర్ఘ పోరాట కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టబద్ధత చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయమన్నారు. బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మార పెల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, మామిడిపల్లి సాంబయ్య, ఎండి వలి హైదర్, రాజ్ కుమార్, కట్టయ్య, కుమార్, రాజు, రాము ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలోని సమస్యలు పరిష్కరించాలి



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో కేయూ వైస్ చాన్సలర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు మెరుగు సాయికుమార్ మాట్లాడుతూ .. యూనివర్సిటీ కామన్ మెస్‌లో భోజనం నాణ్యత లేదు తినే భోజనంలో ప్లాస్టిక్ కవర్స్, పురుగులు రావడం జరుగుతుంది ఇలాంటి భోజనాలు తిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు వర్కర్స్ సరిపడ లేనందువలన విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించలేకపోతున్నారు చాలామంది విద్యార్థులు ఆ పూటకి పస్తులు ఉండడం జరుగుతుంది విద్యార్థులకు సరిపడ భోజనం అందడం లేదు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వేసవికాలం కావడం వలన ఎండలు బాగా మండుతున్నవి గదులలో ఫ్యాన్లు లేకపోవడం వలన విద్యార్థులు అవస్థ పడుతున్నారు కొన్ని గదులలో ఫ్యాన్లు రిపేరుకున్న మరికొన్ని గదులలో మొత్తానికి లేకపోవడం మరియు ట్యూబ్ లైట్లు స్విచ్ బోర్డ్ పనిచేయకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మురికి నీరు నిలువ నిలవడం వలన దుర్వాసన రావడం దోమల పెరుగుతున్నాయని అన్నారు. టాయిలెట్స్ కూడా పరిశుభ్రంగా లేవు వాటి నుంచి దుర్వాసన గదులలోకి రావడం వలన విద్యార్థులు అవస్థ పడుతున్నారన్నారు. కార్యక్రమంలో యూనివ ర్సిటీ సెక్రటరీ చింతకాయల శివ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పసుపులేటి పూజ, ఉబ్బాటి హరికృష్ణ, సంయుక్త, అభినయ్ ,విష్ణువర్ధన్, పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా అన్నారు. ఈనెల 21 తేదీన పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న నేరేడుపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే ప్యాడ్, పెన్స్, పెన్సిల్, స్కేల్, ఎరైజర్ మొదలగు వాటిని పాఠశాల ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సలీం పాషా మాట్లాడుతూ పరీక్షలు అనేవి మీ జీవితాలని నిర్ణయించేవి కాదని జీవితంలో ఒక చిన్న భాగమేనని, పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంలోనే ఫెయిల్ అయినట్లుగా భావించి ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు.మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అధిక మార్కులతో మండలంలోనే ఆదర్శ పాఠశాలగా ముందువరుసలో ఉంచాలని విద్యార్థులకి సూచించా రు.ఈనెల 21న నిర్వహించే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా ఎలాంటి భయభ్రాం తులకు గురికాకుండా తడబాటు లేకుండా శ్రద్ధతో రాయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి మధు, మహమ్మద్ రఫిక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుంది



**చిన్నకోడూర్,తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని,ఎవరికి ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు .ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాధుల ఆత్మ రాములుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘజమాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మీసం నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ,గతంలో ఎన్ఎస్‌యుఐ ,యూత్ కాంగ్రెస్ ,కాంగ్రెస్ పార్టీలో పనిచేసిరని గుర్తు చేశారు .న్యాయవాధీ వృత్తిలో ఉండీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనపుడు కాంగ్రెస్ కార్యకర్తలపై అధికార పార్టీ కేసులు పెడితే వారికీ అండగా ఉండి పలు కేసుల్లో వాదనలు వినిపించి కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు .ఆత్మ రాములును పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవి కట్టబెట్టడాని చూస్తే కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇది నిదర్శనం అన్నారు .త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ధీమా వ్యక్తం చేసారు .ఈ కార్యక్రంలో నాయకులూ సాయిబాబా ,కొమ్ము ఎల్లయ్య ,మందపల్లి సంపత్ ,కోరిమి రాజు ,కల్లూరి నర్సయ్య ,పొన్నాల రాజు ,సాధుల పవన్ ,చెరియల రామకృష్ణ , కనకయ్య , గౌస్ ,కురాటి రాజాం తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in